Regd No. N. 45 / M. 3813

విషప్రకటం-గ-

102999

గోలకొండ పత్రిక

మా గ్రంథాలు

ఉన్నల విసాదము వెల ౧ అణాలు.

గ యోపా ఖ్యాన ము వెల ౭ అణాలు.

గోలకొండ పత్రికాలయం.

గ్రంథములు [illegible] సంగ్రహ [illegible] మిగిలినవి ... మరల అచ్చు ... వెల రూ. ౧ మాత్రమే గోలకొండ పత్రికాలయము

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్థవార జాతీయ పత్రిక

సంపుటము ౧౮ ● హైదరాబాదు దక్కన్ తా. శ. ౧౩౬౮ స్వభాను జ్యేష్ఠ బ॥ ౧ (౨౭-౫-౧౯౪౩) గురువారము ● సంచిక ౮

చిట్టగాంగు విమానాశ్రయములపై జపాను విమానాల బాంబులు.

ఈ మే నెల ౨౫, ౨౮, ౨౯, ౩౧, జూన్ ౧ తేదులలో నానాకేంద్రములనుండివచ్చిన యుద్ధ సమాచారముల నిక్కడ సింహావలోకనము చేయుచున్నాము.

ఇండియా

ఇండియాలో బెంగాలు ఆగ్నేయభాగమందు చిట్టగాంగుపై మే ౨౫ తేదిన జపానీయ విమానాలువచ్చి దాడిచేసినసంగతిని గతసంచికలో తెలిపియుంటిమి. మే ౨౮ తేదిన ఉదయము ౩౭ జపానీయ విమానాలు ఆగ్నేయము వైపునుండివచ్చి చిట్టగాంగులోనున్న విమానాశ్రయముపైన మరల బాంబులను వేసినవి. బ్రిటిషువారి విమానాలుపైకిపోయి ఆజపానీయ విమానములను నెదిరించి ఆవిమానాలు విమానాశ్రయములోని విమానములమీద బాంబులను వేయకముందే వాటినెదిరించినవి. నాలుగు జపానీయ విమానాలు నాశమైనవి. మరినాలుగు జపానీయవిమానాలు బహుశా నాశనమైయుండవచ్చును. మూడుజపానీయ విమానాలు దెబ్బతినినవి. బ్రిటిషువారి విమానమేదియును చెడిపోలేదు.

మే ౩౧తేదిన [illegible] ౨౦ జపానీయ విమానాలు చిట్టగాంగుపైకిపోయి ఏమియు సాధించలేకయే ౧౧ విమానాలను నష్టపరచుకొనినవి. మరి ౬ విమానాలు వాటిలో నాశమైయుండవచ్చును. వాటి ౧౧ విమానాలు చెడిపోయినవి. బ్రిటిషువారివిమానాలు [illegible] మాత్రమే నష్టమునొందినవి.

బర్మా

బర్మాలో జపానీయసేనల ఆక్రమణలోనున్న ప్రదేశములమీద బ్రిటిషువారియు, అమెరికనులయు విమానములు విశేషముగా దాడులను చేయుచు నష్టములను కలిగించుచున్నవి.

పసిఫిక్ ప్రదేశము

పసిఫిక్ ప్రదేశములో [illegible] దీవులలో [illegible] నేనలు [illegible] అమెరికన్ సేనలు [illegible] తెలిపియుంటిమి, ఆసేనలు [illegible] జపానీయసేనలను [illegible] మే ౨౮ [illegible] అనేకపర్యాయములు [illegible] ఆక్రమించినవి [illegible] జపానీయసేనలు [illegible] జపాను సేనలోని వారలు అమెరికనులచే [illegible] ఆత్మహత్యలు చేసికొనినారట. [illegible] విమానమార్గమున [illegible] ఇప్పుడు అమెరికను సేనలు [illegible] జపానీయసేనలు [illegible] చున్నారు. అమెరికను విమానాలు [illegible] దాడులను చేసినవి. ఇప్పుడు అమెరికనులు [illegible] విమానాశ్రయములను [illegible] చుచున్నారు.

ఆస్ట్రేలియాప్రాంతములో [illegible] ప్రదేశములలో విమానములు [illegible] జపానీయ [illegible] ఆస్ట్రేలియా [illegible] జపానీయసేనలను [illegible] చున్నవి. [illegible] జపానీయ విమానాలు [illegible] ౧౦ వేల జపానీయసేనలు చేర్పబడియున్నవి.

పడమటి ఆస్ట్రేలియాలో యున్న [illegible] జపానీయవిమానాలు [illegible] మే ౨౧వ తేదిన దాడిచేసినవి.

గోలకొండ పత్రిక

స్వభాను సం॥ర జ్యేష్ఠ శు॥ ౧ గురువారము

ఆంధ్రమహిళా మహాసభ

హైదరాబాదు రాష్ట్రములో ఆంధ్ర మహాసభతోపాటుగా ఆంధ్ర మహిళామహాసభ లంకెపెట్టుకొనియుండెను. ఏదోవిధముగా కార్యకలాపము జరుపుతూవచ్చినది. కాని సంవత్సరముక్రిందటనేమో మహిళలు పురుష సభతో సంబంధమును తెగగోసుకొనిరి. ఇట్లు విడిపోయినను మహాసభ జరిగిన స్థలముందే అదేతేదీలలో వారున్నూ సభ చేసుకొనుచున్నారు. కానివిడిపోవుటవల్లనైన విశేషముతేవో మేము విచారించదలచినాము. మహిళా మహాసభకు ప్రత్యేక నియమావళిని సిద్ధముచేసిరని వింటిని. అవి మహాసభలో అంగీకారమును పొందెనోలేదో మాకు జ్ఞాపకములేదు. పొందినచో వేరుగా అధ్యక్షురాలి ఎన్నికఅనే తంతు జరుగునా లేదా? ఈసంవత్సరము అధ్యక్షురాలిని ఎవరు ఎన్నుకొన్నట్లు? అధ్యక్షురాలి సామర్థ్యమును ప్రశ్నించుటలేదు. ఎన్నికపద్ధతినే ప్రశ్నించుచున్నాము. హఠాత్తుగా శ్రీమతి సీతాకుమారిగారు అధ్యక్షులైనారు అని పత్రికలలో సభ వారంరోజులుండగా అచ్చులో చూడగలిగితిమి. పురుషసభకైన ఈపాటి ఎన్నికకలను బ్రిటిషిండియావారుకూడా వచ్చి చూచి నేర్చుకొనవలసినట్టి దర్జాపై చేసిరిగదా! ఆయెన్నికల హడావడి అట్లుండగా స్త్రీలసభకేగడబిడయున్నా లేకపోవుటయేమి? నలుగురు మహిళామణులుచేరి తమకు పసందైనవారిని అధ్యక్షపీఠమందు నియమించుటతో సరిపోయినట్లున్నది. ౧౦ మహాసభలు చేసిన తర్వాత ఈరాష్ట్రమందలి తెనుగుస్త్రీలలో చైతన్యము కలుగకుండా ఉంటుందా? కలుగలేదనిఅంటే ఈ౧౦సభలలో ఏమిచేసినట్లు? గుసగుసు గుంచం అని గుంజేరాగం తీసినట్లామరి? కలిగినదని అంటే ఎన్నికలేవి? జిల్లాలలో తాలూకాలలో సంఘాలు శాఖలేవి? ఏడో ఉగాదివలె సంవత్సరాని కొకమారు మూన్నాళ్ళముచ్చటగా కొందరువ్యక్తులు చేరి సభచేసుకొంటే అంతా తీరిపోయినట్లేనా? మహిళామహాసభలో ఎచ్చటనో ఏమో లోపమున్నట్లున్నది.

మేమీలవిధముగావిమర్శించుట చేమహిళా ముఖ్యులకు కోపమురావచ్చును. వారి కోపతాపములకుభయపడి స్త్రీసంఘానికవసరమగు అభివృద్ధిని సూచింపక పోవము. మన లోపములను మనము కనుగొని వాటిని సంస్కరించుకొనుట అవసరము. ఈసంవత్సరము మహిళామహాసభవారు లో పములను అన్నింటిని సవరింపవలసి యుందురు. నియమావళికానుండినచో సిద్ధముచేసి మహాసభాంగీకారమును పొందవలెను. జిల్లాలలోను తాలూకాలలోను శాఖలను ఏర్పాటుచేయవలెను. మహాసభకుగాను ఒకసంవత్సర ప్రణాళికను సిద్ధముచేయవలెను. ముందు సంవత్సరము అధ్యక్షురాలి యెన్నికల జరుగవలెను.

మహిళామహాసభవారు జిల్లాలలో శాఖలను ఏర్పాటుచేసి బాగా పనిచేసియుండినచో ఎంతయోమంచి అభివృద్ధి కలిగియుండెడిది. బాల్యవివాహ నిషేధ శాసనమునకు ఆరెంతయో తోడ్పడియుందురు. కాని అకాలములో రంగమునంతయు సనాతనులకే వదలిరి. ఆంధ్రమహాసభలో పురుషులలో రాజకీయాలు నిండియుండెను. స్త్రీలలో చైతన్యము లేకపోయెను. కావున సనాతనులే గెలిచిరి. జోంగలో మంచివారి సంతకాల కట్టలుతెచ్చి శాసనసభ వారిముందు పడవేసిరి. దానితో సభవారున్నూ తృప్తిపడిరి. మహిళా మహాసభవారు మూఢనమ్మకములకు ప్రోత్సాహము లభించుచున్నట్లు తీర్మానించుచున్నారుకదా! ఉత్త తీర్మానములవలన ఏమిలభించినట్లు? స్త్రీలకుజనకులఆస్తిలో భాగముకావలెననిఈసంవత్సరసభలో తీర్మానించిరికదా! దానికేమి అర్థమో తెలుసునా? వారి తీర్మానం ప్రకారము శాసనమైనట్లైతే హిందూసంఘము అరికముగా నాశమగును. స్త్రీలకు తల్లిదండ్రుల ఆస్తిలో భాగం కావలెను. భర్తలఆస్తిపై హక్కు కలుగును. కొడుకులతోపాటు ఒక భాగస్థురాలున్నూ అగును. పైగా స్త్రీధనమున్నూ కలదు! ఇంకేమికావలెను. మహిళాసభవారు సాధక బాధకములనుఆలోచింపకుండా ఈతీర్మానమును చేసినారని అభిప్రాయపడుచున్నాము. దొరలు దొరసానులు ఈరాష్ట్రములో ఆడుపిల్లలకొని వారికి పెండ్లిండ్లుచేయక వారిని బానిసరాండ్రనుగా చేసి తమ యిండ్లలో యావజ్జీవదాసీలనుగా చేయుదురు. వీరినే ఆడపాపలందురు. ఇట్టి పద్ధతి శాసనవిరుద్ధమని ప్రభుత్వమువారెన్నడో శాసించినారు. మహిళామహాసభలో ఆడపాపల తీర్మానమును పలుమారు చేసినారు. దీనిని ఏయేదొరసానులు పాటింతురో సభలోని బహుళ మహిళలకు తెలిసియుండును. నిజముగా ఈపద్ధతిని నిర్మూలింపదలచిన వరుసగా ఆడపాపలేయే దొరసానులవద్ద కలరో వారందరిపైన మహిళా మహాసభవారు కేసులుపెట్టించవలెను. మరియు అట్టివారి పట్టికను సిద్ధముచేసి ప్రకటించవలెను. తీర్మానములకు విలువ కలుగవలెనంటే ఇదొకమార్గము. ఈవిధముగా చేయుటకు సిద్ధముగనున్నారా?

మహిళామహాసభకు ప్రత్యేక నిధి యున్నదోలేదో మేమెరుగము. వారు ప్రత్యేక నివేదికలను ప్రకటించుచుండినచో అదంతా తెలియగాలదు. నిధియేకుండినచో మహాసభలోని తీర్మానముల జరుపుటకు జిల్లాలలోతిరిగి ప్రచారముచేయుటకు ప్రచారకురాండ్రను ఏర్పాటు చేయుటయున్నూ తదితర కార్యాలకున్నూ ద్రవ్యము అవసరము కాన ఒకనిధిని ఏర్పాటుచేయుట అవసరమని సూచించుచున్నాము.

స్త్రీలకుగాను ఒక మాసపత్రికను స్థాపింపవలెనని తీర్మానించినారు. అందుకై శ్రీమంతురాజా వేంకట రామారెడ్డి బహద్దరుగారు నెలకు ౧౦౦ రూ॥ ఇచ్చుచున్నారు. ఇది సామాన్యదానము కాదు. ఇంత యూదార్యముతో మాసపత్రికకు సహాయమివరకెవ్వరును చేయుటకు సిద్ధపడియుండలేదు. కాని యీయుద్ధకాలములో ఈపత్రికాప్రయత్నమును నెరవేరుట సంశయాస్పదమే అని తలతుము. పత్రికను స్థాపించినచో అందు వ్యాసాదులన్నియు స్త్రీలవిగానే యుండవలెను. వీలైనంతవరకు ఈరాష్ట్రస్త్రీలవే అందుండవలెను. బ్రిటిషిండియాలో గృహలక్ష్మిఅనునది స్త్రీలకు మాత్రమే ఏర్పడియుండెనట్టిది. అది యీకాగి చాలకరువులో ఆగిపోయెను. సికింద్రాబాదులో తెలుగుతల్లిఅను మాసపత్రిక స్త్రీ సంపాదితమై కొన్నిమాసాలునడిచి అంతరించిపోయెను. ఈవిషయాలను కూడా దృష్టిలోనుంచుకొని మహిళా మహాసభవారు స్త్రీ జనమాసపత్రిక నొకదానిని ఏర్పాటుచేయుటలో బాగాఆలోచించి ఆచరింపవలసి యుండును.

మహిళా మహాసభలో శ్రీమతులు సీతాకుమారిగారు, రంగమ్మ ఓబళరెడ్డిగారు, ముఖ్యముగా ప్రశంసాపాత్రమగు పనిచేసియున్నారు. ఈసంవత్సరము మహిళామహాసభవారి అధ్యక్ష విశేషముచేత ఆహ్వానసంఘాధ్యక్షురాలుగా శ్రీమతిరాణీ అలివేలుమంగ తాయారమ్మ బహద్దరు (పాల్వంచ సంస్థానరాణి)గారు లభించినారు. స్త్రీల సభలలో రాణీలు, మహారాణీలు, జమీందారిణులు ముఖ్యముగా ప్రశంసనీయ కొనసాగి యుండును వారు చేపట్టి నట్టియుడ స్త్రీలసమస్యలు తొందరగా పరిష్కారము కాగలవు. అట్లైనా పరిపక్వము ఇంకా కావచ్చునటలేదు. ఇప్పుడిప్పుడు అట్టివి పొడసూపుచున్నవి. మహిళామహాసభ కేవలము ఉన్నత కుటుంబీకులకు గాకుండా ఒక విస్తృతమైన యొక్క ప్రజాసంస్థగా నుండవలెనను నుద్దేశముతో మేమీకొన్ని సూచనలను చేసినాము.

నిజాంరాష్ట్ర దశమాంధ్ర మహాసభ

ఆమోదించబడిన తీర్మానములు

నిజాంరాష్ట్ర దశమాంధ్ర మహాసభయందు క్రితము ౧౫౹ తేదీనాటి రెండుసమావేశములలో ప్రతిపాదించిన తీర్మానములను గతసంచికలో షేర్కొంటిమేగాని వాటిమూలములను ప్రకటించలేదు. ఇప్పుడు ఆమోదించబడిన విషయమై ఆతీర్మానముల మూలములు ప్రకటించబడుచున్నవి.—

రాష్ట్రములో మూడవభాగము ఖాల్సేతర ఇలాకాలలో చేరియున్నది. ఈయిలాకాలలో విద్యా ఆరోగ్య వైద్య మొదలగు ప్రజోపయోగ కార్యములు జరుగుటలేదు. వారి పరిపాలనా విధానములు భిన్నభిన్నములుగా యున్నవి. ఖాల్సా యిలాకాలలో లేని ఆక్రమపన్నులు ఎన్నియో నైరుఖాల్సాలో విధింపబడుచున్నవి. అందుచే నైరుఖాల్సా ప్రజలకురావలసిన విషయములలో ఖాల్సా ప్రజలతో సమానమైన హక్కులనిచ్చుటకును ఇతర పరిపాలనా సౌకర్యములను గలిగించుటకును అవసరమగు శాసనములను చేసి ఏవిషయములో కూడ ఖాల్సేతర ప్రజలు ఖాల్సాప్రజలకన్న వెనుకబడకుండ ప్రభుత్వమువారు ఆయాశాఖలకు చెందిన తాలూకా, డివిజను, జిల్లామొదలగు ప్రభుత్వాధికారులద్వారా ఒకేవిధముగా అమలు జరిపించవలయునని ఈ మహాసభ ప్రభుత్వమువారిని కోరుచున్నది.

౧౫ ఆంధ్రభవన నిర్మాణము

రాష్ట్రీయమందు ౧౦ లక్షల ఆంధ్రులుండియు హైదరాబాదు నగరమునందు ఆంధ్రులకు ఆంధ్రమహాసభకు మరియు సమావేశస్థలము లేకపోవుట అత్యంత విచారకరమైన విషయముకావున ఈలోపము తీర్చుటకు ౧౫ మంది సభ్యులు భవన నిర్మాణ పనులుచేయుటకు సభవారు తీర్మానించుచు ఈకార్యము నెరవేర్చుటకై ఈ క్రింది ఉపసంఘమును నియమించుచున్నారు.

౧ శ్రీయుతులు కొండా వెంకటరంగారెడ్డి, ౨ మాడపాటి హనుమంతరావు, ౩ కృష్ణస్వామి ముదిరాజ, ౪ గోపాలరెడ్డి నల్లగొండ, ౫ పోల్కంపల్లి వెంకటరామారావు, ౬ మాదిరాజు రామకోటేశ్వరరావు, ౭ పర్సా రంగారావు, ౮ మందుమల రామచంద్రరావు, ౯ పల్లెర్ల హనుమంతరావు, ౧౦ వి.క. బీశ్వారయ్య, ౧౧ షైరాజీ, ౧౨ రామకృష్ణశాస్త్రి, ౧౩ శ్రీనివాసరెడ్డి, ౧౪ రావి నారాయణరెడ్డి, ౧౫ బొజ్జం నరసింహులు, ౧౬ మిర్యాల నారాయణగుప్త, ౧౭ వరదాచారి గోపాల్ రెడ్డి, ౧౮ దత్తాత్రేయశర్మ, ౧౯ కొమ్మూరు సీతయ్య, ౨౦ బెల్లం నాగదీక్షితయ్య, ౨౧ సర్వదేవభట్లరామనాథము, ౨౨ యస్. వెంకటయ్యగారలు.

ఈ ఉపసంఘమునకు అవసరమనిరెంచిన యెడల ఇతర సభ్యుల చేర్చుకొను అధికారముండును.

౧౬. ఆయుర్వేద వైద్యకళ

భారతదేశముయొక్క ప్రాచీనవైద్యకళయగు ఆయుర్వేదమును ప్రోత్సహించుట ప్రజలయొక్క ప్రభుత్వముయొక్కయు కర్తవ్యమైయున్నది. ప్రభుత్వమువారు ఇటీవల నేకసంవత్సరముల నుండి దీనిమొత్తమును ఈపనికైనియోగించి ఒక కమిటీ యాజమాన్యమున ఆయుర్వేదవిధానమునకు కొంత ప్రోత్సాహము నొసగుచుండుట హర్షసూచకమైనను విదేశౌషధములకు జౌషధముల ధరలు పెచ్చుపెరిగి ఆంగ్లవైద్యముకూడ దేశీయుల ఆర్థిక పరిస్థితుల అందుబాటులో లేకపోవుచున్న ఈప్రస్తుత క్లిష్ట పరిస్థితులందు రాష్ట్రమందంతట ముఖ్యముగా గ్రామములలో సరియైనవసతులపై చికిత్సావిధానము నెరింగిన ఆయుర్వేద వైద్యులనుప్రోత్సహించి వైద్యశాలలనేర్పరచి ప్రాచీనవిధానమును నూతనావసరములకనుగుణ్యముగా పునరుద్ధరించుట అత్యవసరమని ఈమహాసభవారు అభిప్రాయపడుచున్నారు. ఈవిషయమున ప్రభుత్వమువారు, ప్రజలును తగు చర్యలను తీసికొనవలయునని కోరుచున్నారు.

౧౭. హరిజనసమస్య

ప్రజలలో ఒకతరగతివారిని ఒంటరానివారిగా పరిగణించు దురాచారమును ఈ మహాసభవారు తీవ్రముగా గర్హించుచున్నారు.

ఈ ఆచారనిర్మూలనకైయును, ప్రస్తుతము అంటరానివారిగా పరిగణింపబడు జాతులకు సంఘమందలితదితరులకుగల స్థానమును, అధికారమును లభింపజేయుటకును, ఈమహాసభ ప్రత్యేకకృషి సల్పవలసియున్నది. కనుక గతమహాసభలలో అంగీకరింపబడిన తీర్మానముప్రకారము వెంటనే అమలు జరుపవలెనని ఈమహాసభవారు తీర్మానించుచున్నారు.

౧౮ మద్యపానిషేధము

మద్యపానమువల్ల తెలంగాణాప్రజలు నైతికముగాను, ఆర్థికముగాను హీనాతిహీనస్థితిలో నున్నందున, ఈరాష్ట్రములోని ఏదోయొక జిల్లాలో పరీక్షార్థము మద్యమునిషేధింపవలయునని, దీనివలన కలిగే నష్టమును ప్రభుత్వమువారు ఇతరుల ఆదాయముతో పూరింపవలయునని ఈమహాసభవారు విచారించుచు ఈ విషయమును తప్పనిసరైన సానుభూతితో ఆలోచింపవలయునని ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

౧౯ విద్యాసమస్యలు

(అ) గడచిన (౩౦) సంవత్సరముల కాలములో మ.ఘ.వ. ని. ప్రభుత్వమువారు విద్యాశాఖపై వ్యయము నధికము చేసినను ఇప్పటి కాలమున సంవత్సరమునకు కోటి రూపాయలు ఖర్చు చేయుచున్నను చదువువచ్చినవారి సంఖ్య నూటికి (౭) కంటె ఎక్కువగుటలేదు. ఈ మహాసభవారు ఆశ్చర్యమును ప్రకటించుచు నిర్బంధ ప్రారంభ విద్యాపద్ధతిని క్రమముగా అమలులో పెట్టవలయుననియు,

(ఆ) ఉన్నతవిద్య (౯) తరగతి వరకు బాలికల కుయుక్తమైన మాధ్యమమున్నూ, ఉన్నత భాషానిర్బంధము తీసివేయుటకు ప్రభుత్వమువారు ఆజ్ఞ నివ్వవలెను కృతజ్ఞత తెలుపుచు పై అనుకూలవిధానము వాలకావలెనని వరకు పొడిగింపవలయుననియు,

(ఇ) జనులు భాషాపరిజ్ఞానమును సంపాదించుటకు సెంట్రల్ లైబ్రరీలకు గ్రాంటులను అధికముగా ఇవ్వవలెనని ఏర్పాటుచేయవలెననియు,

(ఈ) ప్రభుత్వ పాఠశాలలలో వయోజనవిద్యా పద్ధతులను ప్రవేశపెట్టవలయుననియు,

ఈమహాసభవారు ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నారు.

౨౦ వంటిమీదపడెను నివారించుట

నిజాంరాష్ట్ర తెలంగాణా గ్రామపరిసర ప్రాంతములలో నేటికిని ప్రయాణోత్సవములు, జాతరలు మొదలగు సందర్భములలో, వస్త్రములు నిప్పంటి, వంటి మీదపడిన దారమును తీసుకొని తప్పు చేసిన కొందరు ఎక్కువ సరియైనవైద్య సహాయము లేక మరణించుచున్నందున ప్రభుత్వోద్యోగులు తీవ్రముగా మందలించవలయునని ఈసభవారు ప్రభుత్వమును కోరుచున్నారు.

నిజాంరాష్ట్ర ముస్లిమేతర వసతిగృహము

హైదరాబాదు (దక్కన్)లో గతసంవత్సరముయొక్క అనుభవమునుబట్టి ఈ సంవత్సరము ౧౦౦ మంది విద్యార్థులకు వసతి కల్పింపబడినది. కావున విద్యార్థులైనవారు తమతమ దరఖాస్తులను ౧ అవ తారీఖు ౧౫ అవ వరకు అధిక సంఖ్యలుగా పంపగలరని కోరుచున్నాము.

ఇట్లు,

ముస్లిమేతర వసతిగృహ కార్యకర్తలు.

హరిజన వివాహము.

సికింద్రాబాదు గ్రాంతభోయిగూడెము కీసుకో ఆపరేటివ్ సొసైటీవద్ద దక్కను సేవాసదనములో పోషింపబడిన కన్య మారాయిలకి గురుస్వామిగారి పుత్రుడగు అప్పలస్వామికిన్ని గత గురువారము [౨౭-౫-౪౩] వివాహము జరిగినది. వధువుపక్షమున శ్రీ సేవాసదనపు కమిటీ మెంబర్లు చాలామంది విచ్చేసిరి. శ్రీయుత వెంకటరావు హరిజననాయకుని ఏర్పాటుచే శుభకార్యము అతిగౌరవముగ జరుపబడెను. వధువును పోషించుటలో గ్రహించి విద్యనొసగిన సికింద్రాబాదు సేవాసదనపు గౌరవ కార్యదర్శి డాక్టరు భరతవారి ... జయంతిబాయిగారలు ...

ఆర్. కె. వాసుదేవమొదలియారు.

జిన్నా గారికి గాంధిగారి లేఖ నిరాకరణ

శాసనసభలో ఆక్షేపించు యత్నము.

రాబోవు భారతశాసనసభాయొక్క సమావేశమున సర్దార్ మంగళసింగుగారు రెండు ఆజ్ఞలకై ప్రతిపాదనలను చేయదలచినారు. అందొకటి జిన్నాగారికి గాంధిగారు వ్రాసినలేఖను పంపించుటకు ఇండియా ప్రభుత్వమువారు నిరాకరించుటను గర్హించుట. రెండవ ప్రతిపాదన భారతదేశములో రూజ్వెల్టుగారి స్వంతప్రతినిధియగు విల్లియమ్ ఫిలిప్సుగారు కోరిన గాంధి మహాత్మునితో దర్శనమును నిరాకరించుటకు సంబంధించినది.

గద్వాల సంస్థాన భాషాపోషణ

ఇంతకు నాడు హైదరాబాదునగరములో జరిగిన ఆంధ్రసారస్వత పరిషన్మహాసభలో [illegible] ప్రతాపరెడ్డిగారిట్లు మాట్లాడిరి

దేశస్వాతంత్ర్యమునకు మూడుమూలాలున్నవి. కత్తి, కలము, నాలుక. మనకత్తి క్రీ.శ. [illegible] లో వంగిపోయెను. [illegible] లో విరిగిపోయెను. బహుకాల [illegible] లో మరల మనకు లభ్యమగునేమో. ఇప్పుడు సింహాసనస్థానములేదు. ఇకమిగిలినవినాలుక, కలము. ఆంధ్రమహాసభ [illegible] లో మునిగిపోయి మాకు భాషతో సంబంధములేదని అన్నప్పుడు వేరుగా సారస్వతసభ ఆవసరం [illegible].

భాషకును సంస్కృతికిని సన్నిహితసంబంధము కలదు. హిందీమూలానవద్యాను గాంధీ [illegible] నాశనం చేయుచున్నారనియు, ఉర్దూతోనే ముసల్మానులసంస్కృతి, మతము, [illegible] సర్వము నూనుమడిపెట్టుకొని యున్నవనియు [illegible] ఉర్దూకు పకారము చేయువారు ముసల్మానుల కపకారం చేయుచున్నారనియు గత సంవత్సరం ఒక పెద్దవ్యాసం [illegible]. హిందీవలన ఉర్దూకంటెను అపకారముగునో ఉర్దూవలన తెనుగునకంత అపకారముకలుగునో అందరున్నూ ఊహింపవచ్చును. హైదరాబాదు ప్రభుత్వమువారు ఉర్దూ [illegible] లక్షలు ఏటేట వ్యయంచేయుచున్నారు. [illegible] భాషలకై ఏమిన్నీ వ్యయముచేయుటలేదు.

మనభాషను పోషణము చేసేవారెవ్వరు [illegible] లేనివారైరి. [illegible] లో [illegible] వ్యక్తముకాలేదు. కాని ఒకగద్వాలసంస్థానం ఏటేట [illegible] కొన్ని కవయాశ్రమాలలో [illegible] దానినుంచి ఏటేట [illegible] ఆంధ్రభాషాగ్రంథాల ప్రచురణకిచ్చుచున్నారో [illegible] యంతగాలరు. [illegible] శ్రీమహారాణిగారితో [illegible] ఇటీవల సంస్థానముపై [illegible] అన్ని సమర్పించుచున్నారని [illegible] భాషాసేవకుగా చేసినారు. శ్రీమహారాణీగారు [illegible] చేసినారు. [illegible] సారస్వతపరిషత్తు [illegible] మీరందరున్నూ [illegible].

[ఇదేసందర్భములో ప్రతాపరెడ్డిగారు ఆంధ్ర భాషాసమాదరణమున [illegible] గద్వాలసంస్థాన మహారాణియైన శ్రీమతి [illegible] [illegible] పద్యాలను ఇందు ఉదాహరించుచున్నాము.

గో. వ.]

సంస్కృతాంధ్ర సంభవ్య [illegible]
[illegible]
సూర్యప్రకాశసంధ్య, సోమనాద్రి
అభినవ [illegible] నామార్య
విశ్రుత
సుకవిచంద్రుడు, చిన [illegible]
[illegible] పరిశ్రవ
[illegible]
సంగతాధికధీర, లింగమాంబ
సకలజనాను రంజక పరిపాలన
ప్రావీణ్యయుతుడు, శ్రీరామ
విభుడు,
ఏలియుండిరి యీభూమి నెనక
మెసగ
చటుల విక్రమ పరాక్రమ స్థాన
మునగ
ప్రథితమైన యీగద్వాల రాజ్య
మాత
నిత్యకళ్యాణ భూతిచే నెగడుగాత.
అరయగ దేహిదేహియని
స్వార్థతయాచ [illegible]
కర [illegible] చేకిలిని
[illegible]
చిరయశ నాంధ్రమాత
సవసేవను జేసియు [illegible]
[illegible]
[illegible] మాపకముక్.
కర్ణశిబి దధీచుల దాన కథలనెల్ల
పుక్కిటి పురాణములు జేసి
బుజము మెచ్చ
ధన్యుడైన సీతారాము [illegible]
భుండు
సార్థకంబైన యభిధాన [illegible]
[illegible]
ఆదిలక్ష్మి మహామాత! అన్న దాత!
విమత గద్వాల సామ్రాజ్ఞి!
విభవ యుక్త!
నాన షాండిత్య సౌందర్య! ధన్య
నరత
ఆయురారోగ్య సంపత్తి నలరు
చున్న!!

[illegible]

వేతనాల తగ్గింపు

(ఇంకి.)

ఆమరచింతసంస్థానమున [illegible] దినాలక్రిందట ఒక ఆజ్ఞ [illegible] వచ్చెను. [illegible] నాల్గవభాగము [illegible] వేతనములను [illegible] ఏర్పాటు [illegible] యజమానుల అజ్ఞ [illegible] కొన్నారు. [illegible] ఇతర రాజ్యాంగాలకు సంస్థానాలకు [illegible] ఎందుకన [illegible] హైదరాబాదు ప్రభుత్వమువారు [illegible] ప్రభుత్వము [illegible] స్పష్టముగా తెలుపవలెనని కోరుచున్నారు.

అక్రమ జమాబంది

(స్వంవి.) కరీంనగరు [illegible]

కరీంనగరుజిల్లా [illegible] జమాబంది జరిగినది. [illegible] జమాబంది చేయుచున్నారు. [illegible]

౧. [illegible] చేయుచున్న [illegible] పిలిపించబడు చున్నవి.

౨ [illegible] (?)

౩ [illegible] న్నారు.

[illegible] బాకీ (వంద) [illegible] ప్రభుత్వమువారి దృష్టికి తెచ్చుచున్నాము.

ఇట్లు
[illegible]

శ్రీమదుభయ వేదాంత ప్రవర్తని సంస్కృత పాఠశాల

([illegible] హైదరాబాదు దక్కన్)

[illegible] (సంస్కృత) [illegible] చేయబడును.

[illegible] చేర్చుకొనబడును.

[illegible] విద్యార్థులకు [illegible] ఉచితముగానగును.

కం. [illegible]
[illegible]

జిన్నాగారికి గాంధిగారిలేఖ

అందజేయుటకు

ఇండియా ప్రభుత్వమువారి నిరాకరణ

గాంధిగారు తాము జిన్నాగారితో సంప్రదించినట్లు ఒకచిన్నలేఖను జిన్నాగారికి పంపించుటకై ఇండియాప్రభుత్వమువారిని కోరినట్లు మే 26 వ తేదినాటి ఇండియాప్రభుత్వప్రకటనఒకటి తెల్పుచున్నది. శాసనవిరుద్ధమైన ఒకఉద్యమమునుపోషించినందుకై బంధములోనుంచబడిన వ్యక్తికిగాని ఆ ఉద్యమమునతడు వదలివేయుటకు చాలక్లిష్టకాలములో ఇండియాయొక్క యుద్ధప్రయత్నమునకు గొప్పచిక్కులను కలిగించుచున్నంతవరకు ఆతనిని మరెవరుగానికలిసి మాట్లాడుటకుగాని, లేక రాజకీయములైన ఉత్తరప్రత్యుత్తరములను జరుపుటకుగాని అతనికిసౌకర్యములిచ్చుటకు ఇండియాప్రభుత్వమువారుసిద్ధముగ లేరని ఆప్రభుత్వపుప్రకటనలో తెలుపబడినది. అందువల్లగాంధిగారిలేఖను జిన్నాగారికిపంపించలేదని గాంధిగారికి తెలియజేయబడినది. తనదేశములోని ప్రజలవ్యవహారములలోవారల సాంగ్యానిచ్చుటచేత్యేమానికి భంగిము లేదని ఇండియాప్రభుత్వమువారికి విశ్వాసము కలిగించుభారము గాంధిగారిపైనున్నదని ఆప్రకటనలో చెప్పబడినది.

జిన్నాగారేమనిరి?

ఈసంవత్సరములో జిన్నాగారు పోయిన ఏప్రిలు నెలలో ఢిల్లీలోజరిగిన అఖిలభారత ముస్లింలీగు మహాసభలో అధ్యక్షోపన్యాసమందు జిన్నాగారు చెప్పినమాటలను రాజకీయవిమర్శకులు జ్ఞాపకము చేయుచున్నారు.

పాకిస్తాను సిద్ధాంతమునకు ఒప్పుకొని ముస్లింలీగుతో పరిష్కారమును కుదుర్చుకొనుటకు గాంధిగారునిజముగా ఇష్టపడుచున్నచో తనకంటెఎక్కువగాసంతోషించువారు ఇంకొకరుడుండరని జిన్నాగారు అఉపన్యాసమందుచెప్పిరి. గాంధిగారట్టినిశ్చయమునకువచ్చినచో గాంధిగారుతనకు నేరుగా అసంగతిని లేఖలో వ్రాయజాలకుండజేయు ఆటంకము లేమిగలవని జిన్నాగారుఅడిగియుండిరి. వైస్రాయిగారికి లేఖలనువ్రాయక నేరుగాతనకే వ్రాయురాదాయని సూచించిరి. ఇప్పుడుఇదేప్రభుత్వము ఎంతబలిష్ఠమైనదైనను, దానినిగూర్చి ఎన్నిఆక్షేపణలు చేసినను, నాకుఅట్టిలేఖనుపంపించినచో దానినినాకుచేరకుండజేసే సాహసము ప్రభుత్వమునకుడుండజాలదు—అని జిన్నాగారు అనియుండిరి. ప్రభుత్వమువారు అట్లుఅప్పుడుదే జరిగినచో, నిజముగా నదిచాల కలవరపెట్టదగినసంగతియే అగుననిరి. కాని గాంధిగారిలోకాని, కాంగ్రెసునాయకులలోగాని, హిందూనాయకులలోగాని పూర్వవిధానము మారినట్లు సూచనలేమియు తమకు కనిపించుటలేదని యుండిరి.



ఇండియా స్వాతంత్ర్యానికై అంతర్జాతీయాందోళన

లండను నగరములో మేతిఉవలేసిన బ్రిటిషు పార్లమెంటుసభ్యుడగు డబ్ల్యు. జి. కోవుగారి అధ్యక్షతనజరిగిన ఒకసభలో భారతదేశపు స్వాతంత్ర్యముఅవసరమని అన్నిదేశములును గుర్తించినట్లు చేయుటకై కోవుగారున్నగు బ్రిటిషుపార్లమెంటుసభ్యులుచేరిన ఒకసంఘము ఏర్పాటు చేయబడినది. ఈసంఘమువారు తమఉద్దేశ్యమును సాధించుటకై సంయుక్తజాతులని ఇప్పుడనబడుచున్న దేశములలోనిశాసనసభల సభ్యులతో సంప్రతించుటకు తలపెట్టినది.

శ్రీమతి విజయలక్ష్మి గారికి మరల జెయిలు

అలహాబాదు, మే 26.

శ్రీమతివిజయలక్ష్మి పండితుగారిని భారతదేశరక్షణనిబంధనల క్రింద మరలఅరెస్టుచేసి నైయినిసెంట్రల్ జెయిలుకు తీసికొనిపోయినారు.

ఆమెను, జవహర్లాలు గారిమనుమార్తె ఇందిరగారిని మేలింగవలేసిన ఆదేజెలునుండి వదలిపెట్టుచు వారలు అలహాబాదు జిల్లాలోని ఖిలీమిస్ట్రేటులో నుండవలెననియు, అక్కడఅలహాబాదిప్యూటీ పోలీసు కమిషనర్ పరిశీలనకు తరచు రావలెననియు ఆజ్ఞాపించియుండిరి. కాని వారలిరువురును తామట్టి షరతులకు బద్ధులుగా ఉండజాలమని అధికారులకు తెలియజేసిరి.

(అ-ప్రె)

క్రొత్తఢిల్లి, మే 26.

నిన్నసాయంకాలము కృష్ణమూర్తిగారు జిల్లాజెయిలులో రెండునెలలనిర్బంధమునుండి వదలబడినారు. అటువెంటనే స్థానిక ప్రభుత్వమువారు ఆయనకు క్రొత్తఢిల్లీపరిహద్దులను దాటి పోరాదనియు, రోజుఒకటెంటికి యూరుసారులు పోలీసు అధికారులకనిపించుచుండవలెననియు ఆజ్ఞాపించిరి.



నిజాంరాష్ట్రాంధ్ర సారస్వత పరిషత్తు

శ్రీ బి. రామానుజాచారిగారి ప్రారంభోపన్యాసము

(హైదరాబాదు) ఇంటిరు

నేడు నిజాంరాష్ట్రాంధ్ర సారస్వత పరిషత్తు సమావేశములో శ్రీ బి. రామానుజాచారిగారి ప్రారంభోపన్యాసమిట్లున్నది:—

ఆంధ్రసోదరులారా!

మన తెలుగుభాషలో పుస్తకాలను ప్రకటించుటకు ఒక సంస్థను ఏర్పాటుచేస్తే బాగుండునని కొన్నిమాసాలుగా నాకు తోస్తున్నది. ఈకాలంలో దనకు కారణం మీలో కొందరికైనా తెలిసి యుండే ఒక విపరీతపరిస్థితి. అట్టిసంస్థను ఏర్పాటు చేయుటలో ఉండే కష్టాలు నేను చెప్పితే ఆపరిస్థితి మీకు చక్కగా తెలిసిపోతుంది. ఆకారణాన్ని బట్టి, దానిని చెప్ప వలసివచ్చింది. దానికి నన్ను క్షమించవలెనని కోరుతున్నాను.

శ్రీ ఆచార్య వరుగంటి సీతారామయ్యగారు వ్రాసిన "ఆదర్శప్రభువు" అను తెలుగు పుస్తకమును ప్రకటనార్థం మా "దక్కన్ క్రానికల్" పత్రికకు పంపినారు. పుస్తకంలో "హైదరాబాదు సాహిత్యపరిషత్తు" అనుసంస్థను ఏర్పాటుచేసినట్లున్నది; దానికి అధ్యక్షులు సుప్రసిద్ధ కవిపుంగవులున్నూ నామిత్రులున్నూ అయిన శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారు అయినట్లున్నూ, తెలిపినారు. కావ్యదక్షులైన శ్రీ మహమ్మద కాసిము ఖానుగారి "ఖురాను షరీఫు" పుస్తకాలుకూడా విమర్శనార్థం మా కార్యాలయానికి చేరినవి. శ్రీ సీతారామయ్యగారి "నవ్యసాహిత్యవీథులు" అనుగ్రంథం శీఘ్రములో వెలువడుతుంది" అనివిని దానికై నిరీక్షిస్తిని. కాని నాకు అది చేరలేదు. మిత్రులు సురవరము ప్రతాపరెడ్డిగారుకూడా నావలెనే విఫలమనోరథులై, పుస్తకాన్ని సంపాదించి దీర్ఘంగా "గోలకొండ పత్రిక"లో విమర్శించినారు. వాదవివాదాలు చెలరేగినవి. నేనుకూడా గ్రంథాన్ని తెప్పించి, ఆవివాదం శ్రీ ప్రతాపరెడ్డిగారు పేర్కొన్న "గోలకొండ కవుల సంచిక"ను తెప్పించి మరల చదివితిని. తీరిక్కనే ప్రకటనసంస్థ ఒకదాన్ని స్థాపించవలెనని నాకు ఆశ కలిగింది.

ఆనుకతాలను సూక్ష్మంగా మనవిచేసుకొంటాను. "హైదరాబాదు ఆంధ్రసాహిత్యపరిషత్తు" అను సంస్థ ఉందని బాలామందికి తెలియదు. పత్రికాని ర్వహణమే ఉద్యోగంగా అనేకసంవత్సరాలను గడపినిట్టి నాకే తెలియకపోతే, జనసామాన్యానికి ఎట్లు తెలుస్తుంది, వారు పరిషత్తువల్ల ఎంత లాభం పొందగలరు? అట్టిసంస్థ, రహస్యజీవనం మీద ఆధారపడకుండా ప్రజలనాకర్షించినవారు. ఇదీ మొదటికారణం. రెండవది, దాని అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శి, సభ్యులూ బ్రిటిషు ఆంధ్రులే. ఒక్కరైనా తెలంగాణావారు లేకపోవడం అసమంజసమని నాకుతట్టింది. "హైదరాబాదు" అనుపదాన్ని నామములలో లంకించుకొన్నప్పటికీ, కొద్దిగానో గొప్పగానో నిజామాంధ్రులసహకారం అవసరమున్నూ, సమంజసమున్నూ. లేనియెడల, సాహిత్యపరిషత్తు కాదన్ను, కాని 'హైదరాబాదు సాహిత్యపరిషత్తు' కాజాలదు. ఇదిరెండవకారణం. వరుగంటి సీతారామయ్యగారి "నవ్య సాహిత్య వీథుల" రచనాపద్ధతి విచిత్రంగా నాకుతోచింది. అంతపెద్దగ్రంథంలో తెలంగాణా కవులనుగాని, రచయితలనుగాని, కనుక రాయలసీమవారినిగాని అంతగా పాటించలేదు. గ్రంథవిస్తర భీతిచే అట్లుచేసిఉంటే సరేనంటాను. కాని అజ్ఞానవశం వలనగాని పక్షపాతంవలనగాని తెలంగాణా, రాయలసీమవారిని తీసివేయడం అన్యాయం. ఇది మూడోకారణం. శ్రీ ప్రతాపరెడ్డిగారి విమర్శనకు ప్రతివిమర్శనలు జరిగినప్పుడు, ఆక్షేపాలు ప్రబలిపోయినవి. ఇట్టి ఆక్షేపాలకు ఆస్పదంకలుగనివ్వక "మిత్రుల అప్రోత్సాహం శత్రులని మనకు ముఖ్యము కాదు, భాషయొక్కయు సంస్కృతియొక్కయు సేవ ముఖ్యం" అని శాస్త్రీయులను, రాష్ట్రేతరులను సారస్వతసేవ చేస్తే బాగుండునని నాకుతోచింది. ఇది నాల్గవకారణం. "గోలకొండ కవుల సంచిక"లో ప్రకటింపబడిన పద్యాలు, గద్యాలు, అమూల్యమైన నిక్షేపవలె నాకు తోచినవి. తర్వాత ఈరెండుమూడు సంవత్సరాలలో వెలువడిన తెలుగుతల్లి, శోభన, సుజాతసంచిక, 'దివ్యవాణి' ఉగాదిసంచిక, "విభూతి" పత్రిక, వగైరాలు, హైదరాబాదులోను సికింద్రాబాదులోను జరుగుచున్న సాహిత్యసభలవలననేమి, కవుల దేశోద్ధారక గ్రంథమాలలు, ఇతర గ్రంథమాలల ప్రకటనలవల్లనూ, విజ్ఞానానికి తెలంగాణాము ఆటపట్టనీ, కవిత్వమైనపోషకత్వం, నవీనత్వం, లేక నిపుణత్వం నిష్పక్షపాతంగా ప్రకాశిస్తున్నందున, వ్యక్తిజీవితంగా ఉన్నదని నాకుతోచింది. ఇన్ని కారణాలు నాకు స్ఫురించడానికి ప్రధమకారణం సీతారామయ్యగారి గ్రంథమే, కాబట్టి వారికి కృతజ్ఞత తెలుపవలసినది నా ధర్మము కావలసినది చెప్పకతప్పదు.

హైదరాబాదు ఈసమయంలోనే మరికొన్ని కారణాలుకూడా సంభవించినవి. హైదరాబాదుపట్టణంలోని ఉత్సాహవంతుడున్నూ, యువకుడున్నూ, ఐన యొక నాటకకర్త, తన అముద్రితగ్రంథాలను అచ్చువేయుటకు సాధ్యమా? అని నన్ను ప్రశ్నించినాడు. సికింద్రాబాదువాస్తవ్యులైన పండితుడొకడు, తానిదివరకువ్రాసిన గ్రంథాలను చూపించి, దాని ప్రకటనార్థం ఒక సంస్థ లేకపోవుట లోపమని విచారపడినాడు. అత్యుత్తమమైన యొక మాసపత్రికా సంపాదకులు, సరియైన ముద్రాక్షరశాలలేనికారణంవల్ల, తమపత్రికను బయటిజిల్లాలో ప్రకటింపవలసివచ్చెనని నాతో చెప్పిరి. న్యాయవాదిగాపనిచేస్తూ నాయకవర్గంలో చేరిన ఇంకొక మిత్రుడు, ప్రకటనార్థం ఒక సంస్థ ఏర్పడితే, రాష్ట్రంలోని ఆంధ్రసంస్థానాధిపతులనుండి ధనసహాయం లభించగలదని గట్టిగా ధైర్యం చెప్పిరి.

అట్టిసంస్థ నిర్వహణంగా, జయప్రదంగా జరిగే దానికి మనకు ఎంతమాత్రం అవకాశం ఉన్నదో అనేకసమయాలలో ఇప్పుడు మనవి చేసుకొంటున్నాను. ప్రకటనసంస్థకు అవసరమైన సంపర్కాలు మూడుమాత్రమే. మొదటిది వ్రాయువారు. రెండవది ప్రకటించువారు. మూడవది ప్రకటించు గ్రంథాలను అచ్చువేయుకార్యాలయం, ఆ గ్రంథాలను విక్రయించుటకు తగినపద్ధతులూ, పఠకులు. ఇంతసులభంగా తోచవచ్చునుగాని వానిని నిదానంగావిమర్శిస్తే ప్రతి దానిలోనూ ఉన్నకష్టాలు బోధపడుతుంది.

మొదటిపరికరము రచయితలు, వీరు సమర్థులున్నూ, అనుభవశాలులున్నూ, అనేకులున్నూ ఉన్నారు. కాని వారినిర్ణయించడంలో, మన ఆంధ్రసారస్వతాన్ని అరికట్టుతూఉన్న ప్రతిబంధకాలు ముఖ్యమైనవి రెండు ప్రత్యక్షమౌతుంది. మొదటిది, భాషావాదము. గ్రాంథిక, వ్యావహారిక భాషావాదాలవలన మనభాష యుద్ధరంగమని నిరూపించేటట్లైతేను. ఇట్టిసంస్థయొక్క పుస్తకాలు, గ్రాంథిక భాషననుసరించవలెనా? లేక వ్యావహారిక భాషననుసరించవలెనా? సంకరభాషనా? మంచితులను మెప్పించవలెనా, లేక ఏమరుటా? ఇదిమొదటిది. ఇంక రెండవది సామగ్రి విషయం భాషవిషయంలోనట్లో, సామగ్రివిషయంలో కూడా, ఈ గ్రంథాలు పండితరంజనానికా, లేక పామరరంజనానికా? అవి కావ్యాలు, అలంకార శాస్త్రాలు, మొదలైనశాశ్వతస్థానాన్ని కోరుచున్న గ్రంథాలా? లేక చిన్నకథలు, ఖండకావ్యాలు, దేశనాయకులజీవితాలు, మొదలైన సామాన్యపుస్తకాలా? ముఖ్యప్రశ్న రచయితలవిషయం. పూర్వులచే వ్రాయబడి, అముద్రితములైనపుస్తకాలా? అధునికులు, ముఖ్యంగా యువకులు వ్రాయుచున్న పుస్తకాలా? అంతేకాక, కేవలం రాష్ట్రీయులైనవారా, లేక రాష్ట్రేతరులైననుసరియే, రాష్ట్రసేవ చేయవలెనని కుతూహలపడువారా?

రెండవపరికరం ప్రకటనకర్తలు. నేడు ఆంధ్రవాఙ్మయం విపరీతస్థితిలో ఉంది. సర్వతోముఖ అభివృద్ధి అది అపేక్షిస్తున్నవిషయం సత్యమే. కాని ఒక ప్రకటనసంస్థ, అందులో ప్రారంభదశలో ఉన్నసంస్థ, తనశక్తిని ఉత్సాహాన్ని సర్వతోముఖాభివృద్ధికై వ్యర్థపరుపరాదు. కాలక్రమేణా, తన అనుభవవలన అభివృద్ధిచెందినప్పుడు, తనకార్యక్రమాన్ని విస్తరింపచేయవచ్చును, గాని మొట్టమొదట తెలంగాణాకే ప్రత్యేకంగాఉన్న సమస్యాలను, రచయితలను, పాటించవలసింది దాని ధర్మం. ఎట్టిపుస్తకాలు మనకుఅవసరం? దేనిని ప్రకటించడంవల్ల తెలంగాణ ప్రాంతమువారు ఎక్కువ లాభంపొందగలరు? అను విషయం నిర్ణయించడం మిక్కిలికష్టం. పండితులకూ, భాషాసేవకులకు కూడా భిన్నరుచులు ఉండకతప్పదు. ఏఒక్క అభిప్రాయానికీ అనుచితమైన ఆస్పదం ఇవ్వకుండా, తనకార్యంనెరవేర్చే ప్రకటనసంస్థను నిర్వహించుట మిక్కిలికష్టం. ఆంధ్రమహాసభలో ప్రవేశించిన భిన్నవాదాలు జ్ఞాపకం చేసుకొంటే, గ్రంథప్రకటనసంస్థకూడా అట్టివి ఎదురుకొని తెలుసుకోలేకపోతే వినాశానికి పోతుంది. సంస్థను పూర్వాచార్యులు చెప్పినట్లు తుచతప్పక మాటిపోకుండా కాపాడాలనే భయం నాకు తోస్తుంది.

ప్రకటనసంస్థకు అవసరమైన మూడవపరికరం ముద్రణాలయం. ఇది అతికష్టమైనదని కాదు. ముద్రణాయంత్రానికి సుమారు ఐదువేలరూపాయిలు, టైపులు మున్నగువానికి సుమారు ఐదువేల రూపాయిలు, కలిసి మూలధనంక్రింద పదివేలు కావలసియుంటుంది. భాషాభిమానులైన సంస్థానాధిపతులు మనతెలంగాణాలో అనేకులున్నారు. కాబట్టి ఇదిసేకరించడం కష్టంకాదు. కాని వారి సహాయంకూడా అవసరముండదని నాఅభిప్రాయం. అట్టిసంస్థ ఇతరుల అభిమాన, ఆదరణాల మీద ఆధారపడకుండా, స్వయంసహాయంమీద నిలబడుట శ్రేయస్కరం. ఎంత ఓపికతో మనము ప్రయత్నించినా, సంస్థయొక్క కార్యక్రమంలో అభిప్రాయభేదాలు కలిగితీరుతుంది. అట్టిసందర్భములో, ధనసహాయంచేయు వారిమాట నెగ్గుట సహజం, దానివల్ల సంస్థయొక్క ముఖ్యోద్దేశానికే భంగంకలుగవచ్చును. అట్లని, ఉదారబుద్ధిగల ధనవంతులసహాయంలేక, ఇంతఘనకార్యం ఒకవ్యక్తి నిర్వహించుటకూడా కష్టమే.

ముద్రణాలయాలు కలిగిఉండేవారు ఆధారపడి సంకోచిస్తే, చాలామాత్రం చిక్కుపడలిపోతుంది. అట్టిపక్షంలో వారికి కలిగే ఖర్చులంతా పనివారి జీతాలు, కాగితాలఖర్చు, గ్రంథకర్తలకిచ్చే పారితోషకాలు. ఇవిఅంత ఎక్కువకాదు. కాగితాల యుద్ధంకారణంవల్ల అలభ్యమైపోయింది నిజమేకాని, సంస్థ ప్రకటన ప్రారంభించుట యుద్ధానంతరమే, కావున అదొక ఆటంకంకాదు. ఇంక గ్రంథకర్తల పారితోషికాలు. అనేకులకు గ్రంథప్రకటనయే ముఖ్యప్రయోజనం, కాబట్టి వారు ధనమపేక్షించరు. పూర్వుల అముద్రిత గ్రంథాలవిషయంలో, ఈవ్యయమే లేదు. ఎవరో కొందరుమాత్రం కీర్తికోసం, భాషాసేవకున్నూ, మాత్రమేకాక తామువహించినకష్టానికి కొంత ప్రతిఫలం కోరవచ్చును.

ఈఖర్చులను రెండువిధాలుగా సంపాదించవచ్చును. మొదటిది, ధనవంతులను సంస్థకు రాజపోషకులుగా కోరుకొనుట. ఒక్కొక్కరు పదివేలరూపాయలనివ్వుటకన్నా, నూర్గురు నూరునూరు రూపాయలనిచ్చుట కష్టంకాదు, దానివల్ల సంస్థకున్నూ ప్రతిష్ఠాభంగంరాదు. ప్రకటనలవల్ల అగు ఖర్చులను అందుకుగానుకు ఈపద్ధతివల్ల సంపాదించవచ్చును. రెండవది, చందాదారులవల్ల ప్రకటనలు. గొప్పగ్రంథాలుకానీ, చిన్నపుస్తకాలుకానీ వాని ఉద్దేశ్యం ప్రజలప్రయోజనం మాత్రమే. కావున సాధ్యమైనంతవరకు సాధారణంగాఇదాంమీద చిన్నకైపులతో మితవ్యయంతో అచ్చువేయవలెను. ఇంతేకాక సంస్థయొక్క ఉద్దేశ్యం లాభంసంపాదించడంకాదు, కావున ప్రకటించుటవలన కలిగిన ఖర్చుకే తగినంత పుస్తకాలవెలను నిర్ణయించవలెను.

మనకెట్టిగ్రంథాలవసరం? వానిని వ్రాయగలవారెవ్వరు? వారికేమి పారితోషకం ఇవ్వవలెను? ముద్రింపవచ్చునెవి? ఈవిషయాలన్నింటిని దీర్ఘాలోచనచేసి స్వానుభవంకూడా కొంతకలిగిఉండే ప్రకాశకులు ముఖ్యావసరం. వారిలో వారికిగాని లేక పోషకులకుగాని అంతఃకలహాలు కలుగక తమ దృష్టినివారు సర్వదా సారస్వతసేవ మీదనే నిలుపగలవారుగా ఉండవలెను.

ఇట్టిసంస్థ మనకవసరమా? అట్లయినచో, అది జయప్రదంగా నెరవేరవలెననుకొన్నయెడ మనకున్న వా? దానిభారం నిర్వహించగలవారెవ్వరు? ఇవి అన్నియూ మీరుసావధానంగా ఆలోచింపగలరని నాఆశ.

మనరాష్ట్రంలో అట్టిసంస్థ అవసరమనిమాత్రం నాకుతోచుచున్నది. పాండిత్యంలోపంగాని ధనలోపంగాని తోచడంలేదు. ప్రయత్నలోపం మాత్రంవుంది. తన ఆరవసమావేశంనుండి మనరాష్ట్రాంధ్రమహాసభ 'ఆంధ్రత్వానికి' విపరీతార్థం కల్పించింది. మహాసభావేదికనుండి ఇదివరకు మన మహిళ ఉపన్యాసాలుతోను, మొన్న మొన్న సేనామిత్రులు డాక్టరు జయసూర్యగారు ఇంగ్లీషులో తమ స్వాగతోపన్యాసాన్ని గర్జించి వేసినారు. 'గోరుచుట్టుమీద రోకలిపోటు' అన్నట్లు, తాముఉపన్యసించినభాషను సమర్థిస్తూ, ఆంధ్రభాషనూ సంస్కృతినివారు నిరసించినారు. ఒకజాతివారి సహకారత్వానికి ఐకమత్యానికి వారిభాషాసంస్కృతులు ముఖ్యమనేవిషయం నామిత్రుడు గ్రహించలేకపోయినారు. ఆయన అభిప్రాయానికి తగినస్మరణమే మనప్రత్యుత్తరం, ప్రతిఘటనముకూడా అని ఆశిస్తున్నారు.

లండనులో ఇండియా స్వాతంత్ర్యాందోళన

ప్రభుత్వపు నిషేధాజ్ఞను ఉల్లంఘనము.

భారతదేశమునకు స్వాతంత్ర్యమునీయవలెనన్న ప్రచారమును ఇంగ్లీషుప్రజలలో చేయుటకై లండనులో ఒక సమితి ఏర్పడినది. ఆసమితివారు మేనెలాఖరున ఆయుద్ధమున భారతదేశానికి స్వాతంత్ర్యము నీయవలసినదనుమాటలుగల అట్టలనగరంలో ప్రదర్శనము చేయుటకు నిషేధించిరి. ఇట్టిపరగా నిడుచలు జరుగరావని ప్రభుత్వాధికారులు ఆజ్ఞాపించిరి. కాని ఆప్రదర్శనము జరుపబడినది. ఇట్టిఏర్పాటును దేశరక్షణనియమముల ననుసరించి నిషేధించుటకు అధికారమున్నదా అనువిషయము తేలునట్లు చేయుటకై ఆప్రదర్శనము ఏర్పాటుచేయబడినది. ప్రదర్శనసమయములో అల్లరులేవియు జరుగలేదు. కాని ప్రదర్శనానంతరము పోలీసులు పైన చెప్పిన సమితి కార్యాలయమునకుపోయి కావలసిన సంగతులను అడిగి తెలిసికొనివెళ్లిరి. మరల మే ...తేదీనకూడ ప్రదర్శనము ఏర్పాటుచేయబడినది.

చందా వివరాలు
సంవత్సరము చందా ౭ హాలి రూపాయలు
ఆరు నెలలకు „ ౩-౧౦-౦ „
బ్రిటిషిండియాలో సంవత్సరానికి కల్దారు
విడి ప్రతి ౦-౧-౨
పాత ప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISFMENT

Volu 18 — No 8 | *Published on everv Monday and Thursday Hyderabad Dn* | 3 6—1943

నిజాంరాష్ట్రాంధ్ర
దశమ మహిళా సభ

కార్యక్రమ విశేషములు

హైదరాబాదు (దక్కను) నగరంలో దశమ మహిళాసభ మే ౩౦, ౩౧ తేదీలలో జరిగింది.

సభాదినమున ౩గంటలకు ఆహ్వానసంఘాధ్యక్షురాలగు శ్రీ పాల్వంచ రాణిగారగు శ్రీ అలివేలిమంగతాయారమ్మ బహద్దరుగారును పూర్వాధ్యక్షురాలగు శ్రీ రంగమ్మ రెడ్డిగారును కొత్త అధ్యక్షురాలయిన సీతాకుమారిగారిని తీసికొని ప్రధాన ద్వారము వద్దకురాగానే స్వాగతమిచ్చిరి.

సభాప్రారంభం వైదికప్రార్థనతో జరిగింది. వందేమాతరం, వినాయకస్తోత్రం, ఆంధ్రమాతృస్తవనం జరిగింది. శ్రీ పాల్వంచరాణిగారు తమసహజ మృదుస్వరంతో స్వాగతోపన్యాసం చదివిరి. అనుమతించగా పూర్వమహాసభాధ్యక్షురాలైన శ్రీ రంగమ్మ ఓబుల రెడ్డిగారి కార్యదీక్షా సామర్థ్యము, దేశసేవను పలువిధముల నుగ్గడించిరి.

> **స్త్రీలకు పూజార్హస్థానములు**
>
> జెన్యూవీవ్ గారి
> బి. బి. సి. బ్రాడ్ కాస్టు వచనములు
>
> జెన్యూవీవ్ అనువారు బి. బి. సి. బ్రాడు కాస్టులో ఒకసారి ఈ క్రింది మాటలు చెప్పినారు:—
>
> నేను స్త్రీలను పూజింతును. కాని వారల ఆస్థానములోనే పూజింతును. వారలు నాలుగుస్థానములకు అరు లనినా అభిప్రాయము. మొదటిది (ఇక్కడ ప్రధమస్థానమిచ్చినది అంకుతము) వంటయిల్లు. రెండవది శిశుపోషణస్థానము. (స్త్రీలు సృష్టి మాతృత్వస్థానమునకే గాని మరిదేనికీగాదు). మూడవది రోగుల ఉపచారము (అనగా స్త్రీలు ఆస్పత్రులు). నాల్గవది ఏకాంతమందిరము. స్త్రీలకు ఈ స్థానములలో ఏ సౌకర్యమిచ్చినను ఇచ్చుటకు సంసిద్ధుడను.

శ్రీ రంగమ్మ రెడ్డిగారు ఈ పది సంవత్సరముల మహిళాసభ చరిత్రను వివరించి అధ్యక్షురాలినెన్నుకొనవలసిన అధికారమును వహించిరి. తరువాత సీతాకుమారిగారు తమ అధ్యక్షోపన్యాసమును చదివిరి. ఈ సభకు శ్రీ ... జీనీదేవిగారు, రామసుబ్బమ్మగారు, సుందరమ్మగారు, ఉన్నవ లక్ష్మీబాయమ్మగారు మొదలగువారల సందేశములను పంపిరి. శ్రీ రాజా బహద్దరు వెంకటరామారెడ్డి ఓ. బి. ఇ. గారు ఈసారి ప్రత్యేక ఆహ్వానముపై సభకు స్వయముగా వచ్చి సభలో ఉపన్యసించిరి.

వారు స్త్రీలు ప్రత్యేకముగా మాసపత్రిక నడుపుకో తాము నెలకు ౧౦౦ రూపాయలను ఇచ్చుటకు సిద్ధముగానున్నామనియు నుడివిరి. తరువాత శ్రీమతి, మాడపాటి మాణిక్యమ్మగారు స్థాయిసంఘనివేదికను, అక్కడ జరిగిన మహిళాసంఘముల వారు తమ తమ నివేదికలను చదివినారు.

రెండవదినము సాయంకాలము ద్వితీయసమావేశము జరిగెను. ఈ క్రింది తీర్మానములు ఆమోదింపబడెను.

స్త్రీలకు వారి మాతృభాషలో ఉచిత ప్రారంభ విద్యను నిర్బంధముగా నేర్పవలెను.

మన రాష్ట్రమునందలి తాలూకాకేంద్ర గ్రామములలో బాలికాపాఠశాలలను విరివిగా స్థాపింపవలెననియు ఖాస్గీ పాఠశాలలపై నిర్బంధమునుతొలగించి అట్టి ప్రజాపాఠశాలలకు ఇంకను ఎక్కువగా ధనసాహాయ్యము చేసి ప్రోత్సహించవలెను.

ఉపన్యాసకులు—౧. వసంతాదేవి, అయుట్ల కమలాదేవి.

రాష్ట్రమున విద్యాభివృద్ధి ముఖ్యముగా గలుటకు జాతీయపాఠశాలల యవసరమెంతేని గలదని గుర్తించి దేశీయులకును రాష్ట్రము వంశోటను అధిక సంఖ్యాకముగా జాతీయపాఠశాలలను విరివిగా స్థాపింపవలెనని హెచ్చరించుచున్నారు.

౧-బోధం. ఏకాంబరం, ౨. అరవపల్లి సత్యవతి ౩. సుహాసిని కొండారెడ్డి.

పౌరస్వత్వాధి కారములు

మన రాష్ట్ర స్త్రీలకు పురోవృద్ధి నాశించి ఇతర నాగరిక దేశములవలెనే అధికారాధ్యాలం ... ఓటు నిచ్చునది కాలమును, శాసనసభలు పురపాలకసంఘములు మున్నగువానియందు సభ్యత్వమును, మొదలగు ప్రాథమిక పౌరస్వత్వాధికారముల కొసంగుటకు ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నాము.

౧. శ్రీ కాళహస్తి యువరాణి సీతాదేవిగారు, ౨. పి. ప్రభావతినాయుడు ౩. వేలూరి వసంతదేవి ౪. యస్. రంగమ్మ ఓబుల్ రెడ్డిగార్లు

హిందూ వివాహ సంస్కారశాసనమును వెంటనే ప్రసాదించుచూ ఈ క్రిందివిషయము లన్నియు ఆశాసనమునందుండవలెనని కోరుచున్నారు.

వధూవరుల వయోనిర్ణయము
కన్యావరశుల్కనిషేధము
కనీసపు వ్యయనిర్ణయము
పునర్వివాహ, బహుభార్యానిషేధము

స్త్రీలయనేక దురవస్థలకు వారి నార్థిక లోపమే కారణమని భావించి పురుషులతో బాటు సమానమైనవారసత్వపుహక్కులను వెంటనే ప్రసాదింపవలెనని ప్రభుత్వమువారిని కోరుచున్నాము.

౧-శ్రీ రంగమ్మగారు, కనకరత్నమ్మగారు, ప్రియంవద, వెల్లూరి విమలాదేవి, లలితాదేవి.

మన రాష్ట్రములో నెదోరలయిండ్లలోను దేవాలయములలోనున్న ఆడపాపలు, మరివేశ్యలును వివాహములను చేసికొని జాతికళంకమును శాశ్వతముగా తుడిచివేయవలెనని కోరుచున్నారు.

మన రాష్ట్రములోని అనాథలు, విపన్నలు పైన స్త్రీలకొరకు ఒక ఆశ్రయగృహమును నిర్మించుటకు వెంటనే పూనుకొనవలెనని ప్రజలను హెచ్చరించుచున్నారు.

మన రాష్ట్రములోని స్త్రీలలో విద్యావిజ్ఞానముల ప్రచారావశ్యకతను గురించి స్త్రీలకొక ప్రత్యేక మాసపత్రికను ప్రకటించవలెనని మహిళాలోకమును హెచ్చరించుచున్నారు.

స్థాయిసంఘము

నూతనసంవత్సరము కొరకు ఈ క్రింది స్థాయిసంఘమును ఎన్నుకొనుచున్నారు.

అధ్యక్షురాలు శ్రీమతి యల్లాప్రగడ సీతాకుమారిగారు.
ఉపాధ్యక్షురాలు „ రంగమ్మ రెడ్డిగారు
„ „ పాల్వంచరాణిగారు
కార్యదర్శిని „ అయుట్ల కమలాదేవి
సహాయకార్యదర్శిని, పండిత ప్రభావతి నాయుడుగారు
మరియు ౧౨ మంది సభ్యురాండ్రు నియమింపబడిరి.

భారతదేశములో అల్లరులు

(అ.ప్రె. మరియు యు.ప్రె.)

నేటిసాయంకాలము అస్సోషియా పోలీసుచౌకీ వద్ద బాంబు ఒకటి ప్రేలగా ముగ్గురు గాయపడి బడిచే ఆసుపత్రికి చేర్చబడినారు.

అక్కడనే ప్రేలకుండనిలచిన మరొక బాంబు కనిపించినది.

కాశీ, మే ౩౧

ఆజ్ అను పత్రికయొక్క సహాయసంపాదకుడగు మోహన్‌లాల్ ఉపాధ్యాయగారిని పోలీసువారు భారతదేశరక్షణ నియమములననుసరించి అరెస్టు చేసినట్లు తెలియుచున్నది.

భారతదేశరక్షణ నియమాలక్రింద ఆక్షేపణీయములైన కరపత్రములను ముద్రించుచుండిరను హేతువుచే వళావ్యమేధమున్నట్టములో ఇద్దరిని పోలీసులు అరెస్టుచేసినారు.

కొత్తపూరు, మే ౩౧

తోర్గల్ జాగీరులో గోడిన్నవద్దలో టప్పా ఖానాపైకి కొందరుపడి పోయి పత్రి దోచుకొనినారు. ఇట్లే అక్కడికట దేశమున్యాధి యకాలము దాడికి గురియైనది.

చింపర్తిలో వినాయకశాఖవారి ఒక ఆఫీసును తగులబెట్టినను నేరముపై సుమారు ౧౩మంది అరెస్టు చేయబడినారు.

నింబి గ్రామములో గ్రామ చావడికి నిప్పుపెట్టిన నందుకై ముగ్గురికి తలా ౩ఏండ్లు కఠినకారాగారవాసము ఒక అంశముననూ, ౧౮నెలల కఠిన కారాగారవాసము మరొక అంశముననూ విధించబడినది. ఇట్టి నేరములకొరకే మరియిద్దరికి ఒక అంశముమీద మూడేండ్లు కఠినశిక్షను, ఇంకొక అంశముమీద ౧౮ నెలల కఠినశిక్షను విధించినారు.

మదరాసు, మే ౩౧

గుంటూరుపోలీసులు చీరాలలో ఇద్దరియిండ్లు సోదాచేసి, ఆ యిద్దరిని పట్టుకొనిపోయినారు.

కాలికట్టుపోలీసులు పరప్పనంగాడిలో కొన్నియిండ్లను సోదాచేయగా కొన్ని బాంబులు మరికొన్ని ప్రేలుడుమందులు దొరకినవి.

చైనాలో యుద్ధము

... చైనాలో యాంగ్ట్సీనది ఉత్తరతీరము వెంట పోవుచుండిన జపానీయసేనలు నిహిపాసం అనుపట్టణమును పట్టుకొని జపానీయ సేనలనూల స్థానమగు ఇచాంగకును హాంకౌను మధ్యనుండు రాచబాటను ఛేదించినవి.

చిహ్పాషాసు పట్టణము ఇచాంగకు ఈశాన్యమున ౩౦ మైళ్ళ దూరమున నున్నది. ౭౦౦మంది జపానీయ సైనికులు నష్టమయ్యెను. యాంగ్ట్సీ యొద్ద ముఖ్యమైన చైనీయ సేనలు ... యాపానీయ జపాను ... చైనీయులు ప్రతిఘటించుచుండినారు. జపానీయ సేనలు యుద్ధభూమిపై ౨౦౦౦మంది తమ సైనికుల శవములను వదలి పారిపోవుచున్నవి. చైనీయసేన నైఋతి నుండి తూర్పుగాపోయి మే ౨౦తేది రాత్రినాటికి ఇచాంగకు దక్షిణములో ౭ మైళ్ళలోనుండు చానా... చేసినది. యాంగ్ట్సీకి దక్షిణమున జపానీయసేనలు ... లలో ముందుకు పోవుచున్నవి.

... చైనీయులయొక్క విమానములు అమెరికనుల విమానాలతోకలసి హుపే రాష్ట్రమునకును యూనాను రాష్ట్రమునకును మధ్య సరిహద్దున ... పెద్దదండయాత్రను ప్రారంభించి జపానీయసేనలకు అన్నివైపుల చుట్టుముట్టి దెబ్బలను తీయుచున్నవి.

... హూపేరాష్ట్రములో ఇచాంగను ... జపానీయసేనలు వాయవ్యముగా పోయినవి. ... జపానీయసేనలు ... యుద్ధరంగమున దక్షిణమున జపానీయసేనలు ... నిరోధింపబడినవి. ... జపానీయసేనలు ... దెబ్బలను తీయుచున్నవి.

... ఆస్ట్రేలియన్ విమానాలును, చైనీయ విమానాలును ... ఆస్ట్రేలియన్ దెబ్బలను తీసినవి.

Andhra
Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B. A., B. L.